జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 20 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4



## అక్రమ ఇసుక తవ్వకం రవాణా పై విస్తృతంగా తనిఖీలో చేపట్టిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

దమ్మన్నపేట ఆరెపెల్లి గోదావరి నది ఇసుక రీచ్ ల పరిశీలన



2 లో...

# అక్రమార్కుల పై... వేటు పడేనా...?



2 లో..

◆ హుజురాబాద్, ప్రజాజ్యోతి

- అవినీతి అధికారి వెనుక ఉన్నదేవరు ...
- అక్రమార్కులకు రాజకీయ నాయకుల అండదండలు
- విచారణ పేరుతో లక్షలు దండుకున్న అధికారులు... ?
- అవినీతి అధికారి పై చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు

అవినీతికి పాల్పడిన అధికారులకు జిల్లా అధికార యంత్రం అమ్ముడుపోయిందా...? రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిందా...? లక్షలు ముడుపులు తీసుకొని చర్యలు తీసుకోవడం లేదా... ? ఆసుపత్రిలో అన్ని విభాగాల్లో కుంభకోణం జరిగినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు...? కిందిస్థాయి సిబ్బంది నుండి పై స్థాయి అధికారుల వరకు విధుల పట్ల నిర్లక్ష్యం, రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపి కమిషన్లు తీసుకుంటున్న వారిపై చర్యలు లేనట్లేనా...? ఇలా ఎన్నో ప్రశ్నలు హుజురాబాద్ లో వెల్లువెత్తుతున్నాయి. ఆధారాలతో సహా వార్త కథనాలు రాసిన అధికారులు స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ
# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**పార్టీ సూచించిన వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి**

**ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

*కొడిమ్యాల,ఫిబ్రవరి 19,(ప్రజాజ్యోతి):*

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక వారియర్ లా,అంకిత భావంతో పనిచేయాలని,పార్టీ సూచించిన వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దిశానిర్దేశం చేశారు.మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

మిగతా 2 లో...



## అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్టు

**తాళం వేసిన ఇల్లు, మోటార్ సైకిళ్ళు టార్గెట్లు**

**దాతలు పెట్టిన భోజనంతో గజదొంగ అయినా వైనం**

**సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ కే రాజు ని అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



*మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:*

సబ్ డివిజన్ పరిధిలోని గత కొంతకాలంలో తాళం వేసిన ఇల్లు, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగను లక్ష్మణ్ మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట పరిధిలోని పట్టుకున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కథనం ప్రకారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డీఎస్పీ రాములు పర్యవేక్షణలో నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితున్ని మంగళవారం రోజు మల్లాపూర్ ఎస్సై కే రాజు తన సిబ్బందితో కలిసి ముత్యంపేట గ్రామ పరిధిలో తనిఖీలు నిర్వహించిన క్రమంలో పట్టుకున్నట్లు అనుమానాస్పద రీతిలో ఉన్న వ్యక్తిని మల్లాపూర్ ఎస్సై కే రాజు తన సిబ్బందితో విచారించగా పలు దొంగతన కేసులో లక్ష్మణ్ నిందితుడుగా ఉన్నట్లు విచారణ లో తెలిసినదిని భావించి అదుపులోకి తీసుకున్నట్లు విచారణ నిమిత్తం నిందితుడు లక్ష్మణ్ దగ్గర నుండి సుమారు 11 లక్షల రూపాయల విలువ గల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ యంత్రాంగం తెలిపినది. ఈ అంతర్ జిల్లా గజదొంగను చాకచక్యంగా పట్టుకున్న మెట్పల్లి సీఐ ఏ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కే రాజు తోటి సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## అక్రమ ఇసుక తవ్వకం రవాణా పై విస్తృతం గా తనిఖీ లో చేపట్టిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



**ధర్మపురి (ఫిబ్రవరి 19) ప్రజాజ్యోతి :**

ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం రోజున ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట, అరెపెల్లి గ్రామాల్లోని శివారులో ని గోదావరి నది ఇసుక రీచ్ వాగులను జిల్లా ఎస్పీ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న దమ్మన్నపేట గ్రామ శివారులోని గోదావరి నదిలో స్వయంగా పోలీస్ బృందాలు రెవెన్యూ మైనింగ్ రవాణా అధికారులు కలిసి తనిఖీ చేశారు.గోదావరి నది తీరంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు ఇసుక లోడు తో ఉన్న వాహనాలను స్వయంగా పట్టుకున్నారు. వెంటనే ట్రాక్టర్ పై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ పోలీస్ శాఖ అధికారులకు ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని పట్టుకొని వారి నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.రోజు ఇసుక రవాణా చేస్తున్నారా ఇసుక ఎక్కడికి తరలిస్తున్నారు అని వివరాలు ఆరా తీశారు. ఇసుక రీచ్ ల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో రాత్రి వేళల్లో విస్తృతంగా తనిఖీలో చేపట్టాలని అన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట, తహసిల్దార్ , మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



(మొదటి పేజీ తరువాయి... )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రెండు దశాబ్దాలుగా టీచర్లలో పదోన్నతులు లేవని ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ప్రమోషన్లు,ఉద్యోగ అవకాశాలు,ట్రాన్స్ఫర్లు కల్పించామని తెలిపారు.ఎంతో జటిలంగా ఉన్న జీవో నెంబర్ 317 సమస్య పరిష్కారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చూపించిందని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓట్లు వేయాలని కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన వ్యక్తినే గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణ, చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్,ప్యాక్స్ ఛైర్మెన్ మేనేని రాజ నర్సింగరావు, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, డైరెక్టర్ బర్ల లింగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్, జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, తాళ్లపెల్లి అంజయ్య,పిడుగు ప్రభాకర్ రెడ్డి, చిర్ర చింటు, అంతడుపుల జలందర్ పాల్గొన్నారు.

# అక్రమార్కుల పై... వేటు పడేనా...?



- అవినీతి అధికారి వెనుక ఉన్నదేవరు ...
- అక్రమార్కులకు రాజకీయ నాయకుల అండదండలు
- విచారణ పేరుతో లక్షలు దండుకున్న అధికారులు... ?
- అవినీతి అధికారి పై చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు

**అవినీతికి పాల్పడిన అధికారులకు జిల్లా అధికార యంత్రం అమ్ముడుపోయిందా...? రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిందా... ? లక్షలు ముడుపులు తీసుకొని చర్యలు తీసుకోవడం లేదా... ? ఆసుపత్రిలో అన్ని విభాగాల్లో కుంభకోణం జరిగినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు...? కిందిస్థాయి సిబ్బంది నుండి పై స్థాయి అధికారుల వరకు విధుల పట్ల నిర్లక్ష్యం, రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపి కమిషన్లు తీసుకుంటున్న వారిపై చర్యలు లేనట్లేనా...? ఇలా ఎన్నో ప్రశ్నలు హుజురాబాద్ లో వెల్లువెత్తు తున్నాయి. ఆధారాలతో సహా వార్త కథనాలు రాసిన అధికారులు స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటనే విమర్శలు వినిపిస్తున్నాయి.**

**హుజురాబాద్, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి :**

పేద ప్రజల కు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో హుజురాబాద్ లో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తే ఎందుకు పనికి రాకుండా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే అక్రమాలపై పలువురు ఫిర్యాదులు చేసిన చర్యలు మాత్రం శూన్యం. ప్రజాజ్యోతి దినపత్రికలో "పేరుకే పెద్దాసుపత్రి"అనే కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం ఓ కమిటీని సైతం ఏర్పాటు చేసింది. కానీ, ఆ కమిటీ నివేదికను సైతం అధికారులు పట్టించుకోవడం లేదంటే ఆ అవినీతి అధికారి వెనుక జిల్లా కు చెందిన ఓ రాజకీయ నాయకుని హస్తం ఉండడమే. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిన జిల్లా యంత్రాంగం అవినీతి అధికారిపై చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే అక్రమాలపై సుమారు 500 పేజీల నివేదిక తయారుచేసిన బూడిదలో పోసిన పన్నీరు గాని మిగిలిపోయింది. పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారడంతోనే ఆ అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవడం లేదననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- విచారణ కమిటీ నివేదిక ఏమైనట్లు...**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించిన జిల్లా యంత్రాంగం విచారణ కమిటీ నిజాలు నిగ్గు తేల్చడంలో పూర్తిగా విఫలం అయింది. నాలుగు రోజులపాటు విచారణ చేసి అవినీతి అధికారిపై చర్యలు తీసుకోకపోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. నాలుగు రోజుల పాటు ఆసుపత్రి సిబ్బందిని విచారించిన విచారణ కమిటీ నివేదిక ఏమైనట్లు... నివేదిక కలెక్టర్ వద్దకు వెళ్లిందా... లేదా... అనే ప్రశ్నలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. విచారణ పేరుతో కాలయాపన చేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**- అవినీతి అధికారి వెనుక ఉన్నదేవరు... ?**

అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవద్దని ఓ రాజకీయ నేత విచారణ అధికారులపై ఒత్తిళ్లు తీసుకువచ్చినట్లు సమాచారం. ఆ నాయకుని ప్రోద్బలంతోనే ఆ అధికారి ఆటలు సాగుతున్నాయి. తాను ఏ తప్పు చేసిన అధికారులు చర్యలు తీసుకోరు... నా వెనుక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని ధీమతో ఆయన ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది.

**- ఆసుపత్రిలో భారీ కుంభకోణం**

అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపడితే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో భారీ కుంభకోణం బయటపడే అవకాశాలు లేకపోలేదు. ఆసుపత్రికి వచ్చే మందులను సైతం తన ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తున్నాడని ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారులు ఆ దిశగా విచారణ చేపట్టడం లేదు. అంతేకాకుండా ఆక్సిజన్ సిలిండర్ ల వాడకంతో పాటు, జనరేటర్ మెయింటెనెన్స్ పేరుతో, ఆసుపత్రి మెయింటెనెన్స్ లో సైతం అక్రమాలు జరుగుతున్నట్లు తెలిసింది.

**- గణనీయంగా తగ్గిన రోగులు**

గతంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వందల సంఖ్యలో రోగులు నిత్యం వచ్చేవారు. ఆస్పత్రిలో వైద్యులు సకాలంలో ఉండకపోవడం, సిబ్బందే వైద్యం చేస్తుండడం, వచ్చిన రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు పంపడం మూలంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా తగ్గింది.

### - ఆర్ ఎం ఓ, సూపరింటెండెంట్ ను సస్పెండ్ చేయాలి

**– ఎస్కే జలీల్, బాధితుడు**



హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆర్ఎంవో, సూపరింటెండెంట్ ను సస్పెండ్ చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళిన రోగులను ప్రవేట్ ఆసుపత్రిలకు పంపిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. నా భార్యను ఆసుపత్రికి తీసుకెళ్తే ఇక్కడ ఆపరేషన్లు చేయడం లేదు ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. పేద ప్రజలకు వైద్యం అందకుండా చేస్తున్న ఆర్ఎంవో, సూపరింటెండెంట్ లను వెంటనే సస్పెండ్ చేయాలి.

### అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది..

**– వేల్పుల ప్రభాకర్, ప్రజా సంఘాల నాయకులు**



అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న, ప్రభుత్వ ఆసుపత్రి పై విచారణ కమిటీ వేసి వారిపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. అధికారులు ఆసుపత్రి సిబ్బందితో కుమ్మక్కై చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తున్న అధికారులపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకొని బాధ్యులను వెంటనే సస్పెండ్ చేయాలి.

# పోడు భూముల కేసులు వెంటనే ఎత్తివేయాలి

### లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్చార్జి బానోతు నరేష్ నాయక్



*కోనరావుపేట ఫిబ్రవరీ 19 (ప్రజా జ్యోతి):*

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై పెట్టిన పోడు భూముల కేసులను వెంటనే ఎత్తివేయాలని బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ భానోత్ నరేష్ నాయక్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా నరేష్ నా య క్ మాట్లా డుతూ మాట్లాడుతూ గ త బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్నటు వంటి గిరిజన రైతులపై ఐదువేలకు పైగా అక్రమంగా పోడు భూముల కేసులు నమోదు చేశారని అన్నారు. కోనరావుపేట మండలంలో గిరిజను లకు ప్రభుత్వం పంపిణీ చేసిన పోడు భూముల పట్టాలు రాకపోయినా కానీ ఒకే కుటుంబంలో భార్యాభర్తల మీద అటవీశాఖ అధికారులు కేసులు న మోదు చేశారని అన్నారు. నమోదైన పోడు భూముల కేసుల వల్ల వారు కోర్టుల చుట్టూ తిరగలేక గిరిజన రైతు లు అనేక ఆర్థిక ఇబ్బందుల పాలవుతు న్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం పోడు భూముల కేసులు ఎత్తివే స్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశా రు. గిరిజనుల సమస్యలపైన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేసి నందుకు లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జి నైన నన్నే ఏ1గా చేర్చి నాపై మూడు కేసులు అటవీ శాఖ అధికా రులు నమోదు చేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో అర్హు లై ఉండి, కేసుల పాలై, పోడు వ్యవ సాయం చేసుకుంటున్న రైతులపై అక్ర మంగా నమోదు చేసిన కేసులు అన్ని టిని ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని నరేష్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రమేష్ నాయక్ గంగాధర్, మంగ్య నాయక్, నరన్ నాయక్, జ్యోతి బాయి, అమృత బాయి తదితరులు పాల్గొన్నారు.

## పురాణిపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో...

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు శివ కల్యాణం





*జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:*

జగిత్యాల పట్టణంలోని పూరనిపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా వార్షికోత్సవం జరిపారు వార్షికోత్సవం లో భాగంగా ఆలయం లోని కళ్యాణ మండపం లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం ను జరిపినారు ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు తదుపరి విచ్చేసినటు వంటి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు అనంతరం విచేసినటువు వంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తు లకు ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ లక్ష్మి గణపతి మందిరం వార్షికోత్సవం సందర్భంగా గణనాథునికి అంగరంగ వైభవంగా సహస్ర కలశాభిషేకంతో పాటు పంచామృతాభిషేకాలు





*జగిత్యాల టౌన్, ఫిబ్రవరి19, ప్రజాజ్యోతి:*

జగిత్యాల పట్టణంలోని కరింనగర్ రోడ్డులో గల శ్రీ లక్ష్మి గణపతి మందిర 24వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మూలవిరాట్టు శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి సహస్ర కలశాభిషేకం, పలు పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, స్వామివారి పూజా క్రతులను శ్రీమాన్ నంబి వేణుగోపాల చారి కౌశిక, వేద పం డితుల తిగుళ్ళ విశ్వనాథ శర్మ, ఆలయ అర్చకులు శంకర్ శర్మ లు నిర్వహిం చారు. అనంతరం స్వామి వారిని పలు పుష్పాలతో చక్కగా అలంకరించి మంగ ళహారతులను సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని గణ నాథునికి అభిషేకాలను తిలకించి నేర్తానంద భరితులయ్యారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు కోటగిరి శ్రవణ్ కుమార్, కన్వీనర్ జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జి ఆర్ దేశాయ్, కోటగిరి రవీందర్, జక్కుల శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## సైన్స్ మ్యూజియంను సందర్శించిన విద్యార్థులు

*చొప్పదండి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):*

కరీంనగర్ లోని సైన్స్ మ్యూజియంను చొప్పదండి మండలం ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ విద్యా ర్థులు బుధవారం సందర్శించారు. కొంతకాలంగా మూత పడినటువంటి కరీంనగర్ సైన్స్ మ్యూజియంను జిల్లా కలెక్టర్ పమేలసత్పతి ప్రత్యేక చొరవతో అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులు ఆసక్తితో వైజ్ఞానిక కేంద్రంలో ఉన్నటువంటి అన్ని ప్రదర్శనలను తిలకించారు. కగో ళశాస్త్రంలోని ప్లానిటోరియం విద్యార్థులను ఎంతో ఆకర్షించింది. పాఠశాల విద్యార్థుల వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ శ్రీనివాస్ దీక్షిత్, ఉపాధ్యాయులు రాజమౌళి, హరిత, శ్రీకాంత్, ఉమారాణి ఉన్నారు.



## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల వివాహ మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



*కోనరావుపేట ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యా ణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొ న్నారు. ప్రభుత్వ విప్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు.కార్యక్ర మంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము బాబు,కాం గ్రెస్ సీనియర్ నాయకులు పుల్కం మల్లేశం,రాజా మల్లే శం,భవన్ రెడ్డి,తిరు పతి ,మాట్లా రామచంద్రం,నూనె నగేష్ యాదవ్,జింక శ్రీనివాస్ ,ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు కొలకని నాగరాజ్, ఇండ్ల సత్తయ్య,ఇండ్ల బాబు , ప్రనేయ్,ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

### నూతన అంగన్వాడి నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలి

### వేములవాడ సిడిపిఓ సౌందర్య

*కోనరావుపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి ):*

నూతన అంగన్వాడి కేంద్రాల సంబంధించిన నిర్మాణాలు త్వరగా నిర్మా ణాలు జరిగేలా చూడాలని వేములవాడ సిడిపిఓ సౌందర్య అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నూతన అంగన్వాడి నిర్మాణా లకు సంబంధించిన అంగన్వాడి కేంద్రాలు నిమ్మపల్లి, జై సేవాలాల్ ఊరు తండ, ధర్మారం, గ్రామాలలోని స్థలాలను సందర్శించి కాంట్రాక్టర్లతో మాట్లాడారు.అంగన్వాడి రిపేర్లకు సంబంధించి అంగన్వాడి కేంద్రాల్లో అబ్రి డేషన్ వర్క్, టాయిలెట్స్ వర్క్స్ కు సంబంధించి గ్రామాలను సందర్శించి ప నులు సకాలంలో పూర్తయ్యాలా చూడాలని కాంట్రాక్టర్లతో మాట్లాడారు. మ ల్కపేట, ధర్మారం అంగన్వాడి కేంద్రాలను సందర్శించి కేంద్రాల పనితీరు ను, వసతులను, ఆరోగ్య లక్ష్మి పథకం క్రింద అందించబడే పోషకాహారాన్ని గర్భవతులకు ,బాలింతలకు, పిల్లలకు అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు గంగా లక్ష్మి, కనకమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డాక్టర్ బోగా శ్రావణి



*జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19 ప్రజల జ్యోతి*

జగిత్యాల పట్టణ కేంద్రంలో 29 వార్డ్ వద్ద గల మంచినీళ్ల బావి ఏరియాలో ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. శివాజీ మహా రాజ్ హిందుత్వానికి ఎనలేని సేవలను అందించారు. మనందరం శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కోక్కు గంగాధర్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్య దర్శి ఆముదరాజు, జిల్లా కోశాధికారి దశరథరెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, గాదాసు రాజేందర్, మమత, లావణ్య,కవిత, మధురిమ, లక్ష్మి, కుక్కల శ్రీకాంత్ ,జంబుక శివ మరియు చత్రపతి శివాజీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

